# పెన్ పవర్

తెలంగాణ రౌండప్


ఆదివారం 7 డిసెంబర్ 2025 పేజీలు 8




## గోవాలో ఘోర అగ్నిప్రమాదం.. సిలిండర్ పేలి 23 మంది మృతి

**హైదరాబాద్ పెన్ పవర్:** గోవాలో ఘోర అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఉత్తర గోవాలోని అర్పోరా గ్రామంలో 'బర్చ్ బై రోమియో లేన్' బీచ్ ఉద్ద ఉన్న నైట్ క్లబ్‌లో శనివారం అర్ధరాత్రి సిలిండర్ పేలి 23 మంది మృతి చెందారు. మృతుల్లో నలుగురు వరకు పర్యటకులు ఉన్నట్లు సీఎం ప్రమోద్ కుమార్ సావంత్ తెలిపారు. మిగతవారంతా క్లబ్ సిబ్బందిగా గుర్తించారు. మృతుల్లో ముగ్గురు మహిళలు ఉన్నట్లు వారంతా కిచెన్ సిబ్బంది అని అధికారులు తెలిపారు. ప్రమాద స్థలాన్ని సీఎం ప్రమోద్ కుమార్, స్థానిక ఎమ్మెల్యే మైఖేల్ లోబోతో కలిసి పరిశీలించారు. సిలిండర్ పేలుడు సమాచారంతో అగ్నిమాపక సిబ్బంది, అత్యవసర బృందాలు ప్రమాదం చోటుచేసుకున్న ప్రాంతానికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టాయి. ప్రమాదంపై దర్యాప్తు జరపనున్నట్లు సీఎం పేర్కొన్నారు. విచారణలో భద్రతా ప్రమాణాలు పాటించనట్లు నిందితులపై తేలితే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. మృతుల్లో కొంతమంది సజీవదహనమవగా, ఊపరాడక ఎక్కువ మంది చనిపోయారని పోలీసులు భావిస్తున్నారు. ఈ ఘటనపై సీఎం ప్రమోద్ సావంత్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు.

## ఈ ప్రభుత్వ హయాంలోనే ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు పూర్తి చేస్తాం



**హైదరాబాద్ పెన్ పవర్:** ఈ ప్రభుత్వ హయాంలోనే ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు పూర్తి చేసి నల్గొండ జిల్లాకు నీరు అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గంలో రూ.23 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. "పోరాటాల పౌరుషం ఉన్న గడ్డ నల్గొండ. నిజాం నిరంకుశ పాలనను ఎదురించిన జిల్లా నల్గొండ. ప్రజా ప్రభుత్వానికి అండగా నిలిచిన అందరికీ ధన్యవాదాలు. గత ప్రభుత్వం పదేళ్ల పాటు పేదలకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొత్త రేషన్ కార్డులు ఇచ్చింది. రేషన్ కార్డులపై దొడ్డు బియ్యం రద్దు చేసి సన్నబియ్యం ఇస్తున్నాం. పేదల ఆకలి తీర్చినప్పుడే నిజమైన ఇందిరమ్మ రాజ్యం అని మన ప్రభుత్వం సంపూర్ణంగా విశ్వసిస్తోంది. దేశంలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే. గుజరాత్ సహా దేశంలో మరే రాష్ట్రంలోనూ సన్న బియ్యం ఇవ్వట్లేదు. యూపీఏ ప్రభుత్వ హయాములో రాష్ట్రంలో 25లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరిగింది. గత పదేళ్లలో ఎంతమంది పేదలకు ఇళ్లు ఇచ్చారో కేసీఆర్ చెప్పాలి. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే 4.50లక్షల ఇళ్లు పేదలకు మంజూరు చేశాం. లంబాడీలకు ఎస్టీ రిజర్వేషన్లు కల్పించిందే ఇందిరమ్మ ప్రభుత్వం.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 25లక్షల మంది

-2లో

## మా విజన్ డాక్యుమెంట్‌తో ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తాం

- తెలంగాణ భవిత కోసం గ్లోబల్ సమిట్
- 8న మధ్యాహ్నం ఒకటిన్నరకు ప్రారంభం
- 6 ఖండాలు 44 దేశాల నుంచి 154 మంది ప్రతినిధులు రాక
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడి

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ భవిత కోసం పెట్టుబడులు ఆకర్షించేందుకు గ్లోబల్ సమిట్‌ను నిర్వహిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. ఈ సమిట్‌కు మొత్తం ఆరు ఖండాలకు చెందిన 44 దేశాల నుంచి 154 మంది ప్రతినిధులు( అమెరికా నుంచి 46) వస్తున్నారన్నారు. అధిక సంఖ్యలో దేశంలోని ప్రముఖులు పాల్గొంటారని చెప్పారు. ఈ నెల 8వ తేదీ మధ్యాహ్నం ఒకటిన్నరకు సమిట్‌ను రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ప్రారంభిస్తారని చెప్పారు. ప్రారంభానికి సంబంధించిన వివరాలను శనివారం ప్రజాభవన్‌లో ఆయన మీడియాకు వివరించారు. "భారత్ ఫ్యూచర్ సిటీలో ఈ కార్యక్రమం నిర్వహించడం అత్యంత సంతోషదాయకం.

-2లో






## శంషాబాద్ ఎయిర్‌పోర్టు.. 69 ఇండిగో విమానాలు రద్దు

**హైదరాబాద్ పెన్ పవర్:** వరుసగా ఐదో రోజు ఇండిగో విమానాల రాకపోకలకు అంతరాయం కలిగింది. హైదరాబాద్‌కు రావాల్సిన 26 విమానాలు, ఇక్కడి నుంచి వెళ్లాల్సిన 43 విమానాలను రద్దు చేశారు. సాధారణ పరిస్థితులు నెలకొనేందుకు 5 నుంచి 10 రోజులు పట్టే అవకాశం ఉంది. ఇండిగో విమాన సేవల అంతరాయాన్ని కేంద్రం తీవ్రంగా పరిగణించింది. మూడు రోజుల్లో పూర్తిస్థాయి పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటామని వెల్లడించింది. విమానాశ్రయాల్లో ఉన్నవారిని గమ్యస్థానాలకు చేర్చేందుకు రైల్వేశాఖ చర్యలు చేపట్టింది.

-2లో

# మా విజన్ డాక్యుమెంట్‌తో ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తాం

- మొదటి పేజి తరువాయి

డిసెంబరు 8న మధ్యాహ్నం 1.30 గంటలకు ప్రారంభమై 9వ తేదీ సాయంత్రం 6 గంటలకు ముగుస్తుంది. ప్రారంభ సమావేశంలో 2.15 గంటలకి సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడతారు. 2047 నాటికి తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 3 ట్రిలియన్ డాలర్ల స్థాయికి పెంచాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్నాం. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని మంత్రివర్గం మొత్తం ఆలోచించి నీతిఆయోగ్, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్(ఐఎస్‌బీ) సలహాలు, సూచనలతో విజన్ డాక్యుమెంట్ రూపొందిస్తున్నాం. ఈ డాక్యుమెంట్‌తో ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తాం. సమిట్‌లో అంతర్జాతీయ స్థాయిలో పేరొందిన ఆర్థికవేత్తలు, నిపుణులు ప్రసంగిస్తారు. కార్యక్రమంలో మొదటి రోజు నోబెల్ బహుమతి గ్రహీతలు అభిజిత్ బెనర్జీ, కైలాష్ సత్యార్థి..డైరెక్టర్ ఆఫ్ ట్రంప్–మీడియా అండ్ టెక్నాలజీస్ గ్రూప్ నుంచి ఎరిక్ స్వేడర్, మంత్రి శ్రీధర్‌బాబు, కర్ణాటక డిప్యూటీ సీఈఎం డీకే శివకుమార్, బయోకాన్ ఎగ్జిక్యూటివ్ ఛైర్‌పర్సన్ కిరణ్ మజుందార్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిలతో పాటు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా నేను కూడా ప్రసంగిస్తా. సమిట్‌ను ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ప్రసంగం చేసిన తర్వాత పలు రంగాలపై చర్చలుంటాయి. వేర్వేరుగా జరిగే ఈ చర్చల్లో సంబంధిత శాఖ మంత్రి, ముఖ్యకార్యదర్శి, ఆయా రంగాల నిపుణులు పాల్గొంటారు. రెండో రోజైన 9వ తేదీ ఉదయం 9 గంటలకు మొదలై సాయంత్రం 6 గంటలకు ముగుస్తాయి. ముగింపు కార్యక్రమంలో ఎవరెవరు పాల్గొంటారో తరువాత తెలియజేస్తాం. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీల ప్రధాన నేతలను స్వయంగా అధికారులు ఆహ్వానిస్తారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నేను, సహచర మంత్రులు అన్ని రాష్ట్రాలకు వెళ్లి ముఖ్యమంత్రులను ఆహ్వానించాం. తెలంగాణలో ఇంత పెద్ద సదస్సు జరుగుతోందని అన్ని రాష్ట్రాలకు సమాచారం ఇవ్వాలని అందరినీ పిలిచాం.

మీడియాతో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, చిత్రంలో మంత్రులు అజారుద్దీన్, శ్రీధర్‌బాబు, సీఎస్ రామకృష్ణారావు

**అవసరమైతే ప్రత్యేక విమానాలు**

పెట్టుబడిదారులు రావాలన్న సదుద్దేశంతో నిర్వహిస్తున్నాం. ఎవరి స్థాయిలో వారు సమిట్ విజయవంతానికి సహకరించాలి. విమానాల రద్దు సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఆశిస్తున్నాం. ప్రముఖులను తీసుకొచ్చేందుకు ఇబ్బందులు తలెత్తితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తాం. అవసరమైతే ప్రత్యేక విమానాలు సైతం ఏర్పాటు చేస్తాం” అని చెప్పారు. మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ “ఇప్పటికే ఒప్పందాలు చేసుకుంటామని చాలామంది ముందుకొస్తున్నారు. వారితో ఎంతవరకు వీలైతే అంతవరకు ఒప్పందాలు చేసుకుంటాం” అని వివరించారు. సమావేశంలో మంత్రి అజారుద్దీన్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) రామకృష్ణారావు, సీనియర్ ఐఏఎస్ అధికారులు సవ్యసాచిఘోష్, సంజయ్‌కుమార్ పాల్గొన్నారు.

**గవర్నర్‌ను ఆహ్వానించిన భట్టి**

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ ప్రారంభోత్సవానికి రావాలని గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆహ్వానించారు. శనివారం మంత్రి శ్రీధర్‌బాబు, సీఎస్ రామకృష్ణారావులతో కలిసి లోక్‌భవన్‌కు వెళ్లి ప్రభుత్వం తరఫున భట్టి ఆహ్వానపత్రికను గవర్నర్‌కు అందజేశారు.

# ఈ ప్రభుత్వ హయాంలోనే ఎస్‌ఎల్‌బీసీ ప్రాజెక్టు పూర్తి చేస్తాం

- మొదటి పేజి తరువాయి

రైతులకు రుణమాఫీ చేసింది. ఒకే విడతలో రూ. 2లక్షల చొప్పున రూ. 21వేల కోట్లను రైతుల ఖాతాల్లో వేశాం. రుణమాఫీ పేరిట పదేళ్లపాటు రైతులను కేసీఆర్ మోసం చేశారు. గతంలో మంత్రులు, ఎమ్మెల్యేలను కూడా కేసీఆర్ కలిసేవారు కాదు. ప్రగతి భవన్, ఫామ్‌హౌజ్‌లోకి ఎవ్వరినీ రానివ్వలేదు. కానీ, నిన్న ఇద్దరు సర్పంచ్‌లను కూర్చోబెట్టుకుని మళ్లీ మనకు మంచి రోజులు వస్తాయని చెబుతున్నారు. కేసీఆర్ ఓడిపోయాకే రాష్ట్రానికి, ప్రజలకు మేలు జరుగుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఎస్‌ఎల్‌బీసీ ప్రాజెక్టును కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వ హయాంలోనే ఎస్‌ఎల్‌బీసీ ప్రాజెక్టును పూర్తి చేస్తాం. ఎస్‌ఎల్‌బీసీ

పనులు ప్రారంభించగానే సొరంగంలో దురదృష్టవశాత్తూ ప్రమాదం జరిగింది. సొరంగంలో ప్రమాదం జరిగితే భారత రాష్ట్ర సమితి నేతలు సంబరపడ్డారు. ఏదేమైనా టన్నెల్‌ను పూర్తి చేసి నీరు అందిస్తాం” అని సీఎం అన్నారు. రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డితో పాటు పలువురు ఎమ్మెల్యేలు సభలో పాల్గొన్నారు.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టు.. 69 ఇండిగో విమానాలు రద్దు

- మొదటి పేజి తరువాయి

37 రైళ్లకు 116 కోచ్‌లు అదనంగా జోడించాలని నిర్ణయించింది. ఇప్పటికే కొన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లు అదనపు బోగీలతో నడుస్తున్నాయి.

విశాఖ నుంచి 9 సర్వీసులు రద్దు

విశాఖ విమానాశ్రయం నుంచి 9 ఇండిగో విమాన సర్వీసులు రద్దు చేశారు. వీటిలో చెన్నై, బెంగళూరు, అహ్మదాబాద్, హైదరాబాద్‌కు వెళ్లేవి ఉన్నాయి. ఈ ఎయిర్‌పోర్టు నుంచి 11 విమాన సర్వీసులు రాకపోకలు సాగిస్తున్నాయి.

# కనకపు సింహాసనం మీద కూర్చోబెట్టినంత మాత్రాన శునకం తన బుద్ధి మార్చుకోదు.

**హైదరాబాద్ పెన్ పవర్:**సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. కనకపు సింహాసనం మీద కూర్చోబెట్టినంత మాత్రాన శునకం తన బుద్ధి మార్చుకోదని.. అలాగే రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రి సీట్లో కూర్చోబెట్టినా వెనుకటి గుణం మార్చుకోడు, మార్చుకోలేడు అని విమర్శించారు. రెండేళ్లుగా కేసీఆర్ మీద, బీఆర్ఎస్ పార్టీ మీద పడి ఏడ్వడం తప్ప నువ్వు చేసిందేముంది రేవంత్ రెడ్డి అని నిలదీశారు. విజయోత్సవాలు అంటూ విచ్చలవిడిగా తిరుగుతూ, విక ృతంగా మాట్లాడటం వల్ల చేయనివి చేసినట్లు అయిపోవని సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. అబద్ధాలు ప్రచారం చేసినంత మాత్రాన, వాస్తవాలు మరుగున పడిపోవని అన్నారు. కేసీఆర్ అందించిన సంక్షేమ ఫలాలు ప్రజలు మరిచిపోరని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని పచ్చి అబద్ధం చెబుతున్న రేవంత్ రెడ్డి.. 6,47,479 రేషన్ కార్డులు మంజూరు చేసింది అబద్ధమా అని ప్రశ్నించారు. గతంలో కార్డు మీద నాలుగు కేజీల బియ్యం మాత్రమే ఇస్తే, బీఆర్ఎస్ ప్రభుత్వం దాన్ని ఆరు కేజీలకు పెంచి, కుటుంబంలో ఎంత మంది ఉంటే అంత మందికి ఇచ్చింది అబద్ధమా అని నిలదీశారు. నల్లగొండ ప్రజల మీద కక్ష కట్టింది ఎవరు, ఎస్ ఎల్ బీ సీ ప్రాజెక్టును నెవర్ ఎండింగ్ ప్రాజెక్టుగా డిజైన్ చేసింది ఎవరు? ప్రాజెక్టును పడావు పెట్టింది ఎవరు? బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ. 3892 కోట్లు ఖర్చు చేసి, 11.48 కిలోమీటర్ల సొరంగం పనులు పూర్తి చేసింది నిజం కాదా? ఈ లెక్కలు మీ ప్రభుత్వం దగ్గర లేవా? పదే పదే ఎందుకు అబద్ధాలు చెబుతున్నారు రేవంత్ రెడ్డి అని నిలదీశారు. అనాలోచిత నిర?యాలు, నిర్లక్ష్యం, దుందుడుకు చర్యలతో ఇవాళ ఎస్ ఎల్ బీ సీని త్రిశంకు స్వర్గంలో పడేసింది మీరు కాదా అని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా, ఎలాంటి స్టడీ నిర్వహించకుండా 8 మంది అమాయకుల ప్రాణాలను బలి కొన్నది మీరు కాదా అని ప్రశ్నించారు. రెండేళ్లలో కొత్తగా ఒక్క ఎకరాకు నీళ్ళు ఇవ్వని నువ్వు ఇరిగేషన్ గురించి మాట్లాడితే ప్రజలకు ఇరిటేషన్ కలుగుతుందని అన్నారు. అక్రమంగా క ృష్ణా? నీళ్లను ఏపీ తరలించుకుపోతుంటే, అక్రమ ప్రాజెక్టులకు డీపీఆర్ లు తయారు చేస్తుంటే అడ్డుకోలేని రేవంత్ రెడ్డి.. బీఆర్ఎస్ మీద పడి ఏడుస్తున్నడని విమర్శించారు. కనీసం ఎస్‌ఎల్‌బీసీ సొరంగంలో చిక్కుకున్న శవాలను కూడా ఇప్పటికీ బయటకు తీయలేని దద్దమ్మ ప్రభుత్వం మీది అని మండిపడ్డారు. రోమ్ తగలబడుతుంటే, ఫిడేల్ వాయించినట్లు.. అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే..నువ్వు మాత్రం పాలన గాలికి వదిలి ఫుట్ బాల్ ఆడుతున్నవని సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు మండిపడ్డారు. ఆటలాడటంపై ఉన్న శ్రద్ధ నీకు ప్రజా సమస్యల మీద, పరిపాలన మీద లేక పోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. నువ్వు రాష్ట్రానికి ముఖ్యమంత్రివా లేక ప్రపంచ ఆటగాడివా అని ప్రశ్నించారు. భ్రమల నుంచి బయటికి వచ్చి చూడు రేవంత్ రెడ్డి అని హితవు పలికారు. నీ మోసాన్ని అన్ని వర్గాల ప్రజలు గుర్తించారు.. నీ చేతగాని పాలనను అన్ని వర్గాల ప్రజలు అసహ్యించుకుంటున్నరు.. నీ స్కాంల పాలనను ప్రతి ఒక్కరూ ఛీ కొడుతున్నరని అన్నారు. అందిన కాడికి దోచుకోవడం, అందరు కలిసి పంచుకోవడం ఇదే కదా మీరు చేసిందని ప్రశ్నించారు. మూటలు, వాటాలు, కమీషన్లు ఇదే కదా మీకున్న విజన్ అని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. నలుదిక్కులా గద్దల్లా మారి భూములను ఖతం పట్టిస్తున్నరరని.. ముఖ్యమంత్రి, మంత్రులు కలిసి అందిన కాడికి దండుకుంటున్నరని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయలేని చేతగాని సర్కారు మీది అని విమర్శించారు. కూట్లో రాయి తీయని రేవంత్ రెడ్డి మాట్లాడితే ప్రపంచ స్థాయి అంటుండటం హాస్యాస్పదమని అన్నారు. తెలంగాణ రైసింగ్ గ్లోబల్ సమ్మిట్ అంటూ.. ఎవరిని మభ్య పెడుతున్నవని ప్రశ్నించారు. ఇందులో ఎన్ని కోట్ల స్కాంకు ప్లాన్ వేసినవు. ఇందులో ఎవరి వాటా ఎంత అని నిలదీశారు. గాల్లో మేడలు కట్టడం, అబద్ధాలు చెప్పి రంగుల ప్రపంచం చూపడం మానేసి.. పాలన మీద ద ృష్టి సారించాలని హితవు పలికారు. చిల్లర మాటలు, వెకిలి చేష్టలతో రాష్ట్రం అభివ ృద్ధి చెందదు, ప్రజల సమస్యలకు పరిష్కారం లభించదని అన్నారు. విస్తరి ఆకులా ఎగిరెగిరి పడుతున్న రేవంత్ రెడ్డి.. నువ్వు రాష్ట్రానికి ముఖ్యమంత్రివి అన్న విషయం గుర్తుంచుకో.. అహంకారం తగ్గించుకొని అజ్ఞానాంధకారం తొలగించుకో అని హితవు పలికారు.

## హస్నాబాద్లో రిటర్నింగ్ అధికారి తప్పిదంపై బిఆర్ఎస్ రాస్తారోకో -ఉద్రిక్తత

**హైదరాబాద్ పెన్ పవర్:**తిరుమలాయపాలెం మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామంలో జరిగిన ఎన్నికల ప్రక్రియలో రిటర్నింగ్ అధికారుల నిర్లక్ష్యం పెద్ద వివాదానికి దారితీసింది. విత్డ్రా చేసిన అభ్యర్థి మళ్లీ ఎన్నికల్లో పాల్గొనేలా పత్రాన్ని స్వీకరించడం చట్ట విరుద్ధమని బిఆర్ఎస్ నేతలు తీవ్రంగా విమర్శించారు. ఈ ఘటనపై ఆగ్రహించిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో సంఘటితమై గ్రామంలో ధర్నా చేపట్టారు. ధర్నా కారణంగా హస్నాబాద్లో రాకపోకలు పూర్తిగా స్థంభించాయి. ఎన్నికల రిటర్నింగ్ అధికారులు కాంగ్రెస్ అభ్యర్థులకు అనుకూలంగా వ్యవహరిస్తూ ఎన్నికల నియమాలను ఉల్లంఘించారని బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. విత్డ్రా (%ఔట్ప్రసతీఖుఖుశ్రీ%) ఇచ్చిన అభ్యర్థి తిరిగి బరిలోకి రావడం చట్టపరంగా పూర్తిగా అసాధ్యం అయినప్పటికీ, రిటర్నింగ్ అధికారి అవగాహన లేకుండా పత్రాలను మళ్లీ స్వీకరించడం ప్రజాస్వామ్య వ్యవస్థను కళంకితం చేసేదని పేర్కొన్నారు. ఈ తప్పిదంపై నిరసనగా

బిఆర్ఎస్ కార్యకర్తలు రోడ్డుపై రాస్తారోకో నిర్వహించి, కాంగ్రెస్%−−%అధికారుల కుమ్మక్కును ఖండించారు. పరిస్థితులు ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు జోక్యం చేసుకుని ప్రాంతాన్ని . సమీక్షించారు. ఉద్రిక్తల అనంతరం ఎన్నికల అధికారి కాంగ్రెస్ పార్టీ సర్పంచి అభ్యర్థి నామినేషన్ చల్లదని చెప్పారు. అలాగే %దీ=ూ% పార్టీ సర్పంచ్ అభ్యర్థి. కొవ్వూరి పద్మ సత్తిరెడ్డి.ని ఎన్నికల అధికారులు సర్పంచిగా ప్రకటించారు.


# అందుకే ఇలాంటి పరిస్థితులు: ఇండిగో సంక్షోభంపై కేటీఆర్

- పైలట్లను దోపిడీ చేయవద్దని కేంద్ర ప్రభుత్వం గత ఏడాది చెప్పిందన్న కేటీఆర్
- విమానయాన సంస్థలు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోలేదని విమర్శ
- ఇండిగో వెనక్కి తగ్గలేదు కానీ కేంద్రం తన ఆదేశాలను ఉపసంహరించుకుందని విమర్శ



హైదరాబాద్ పెన్ పవర్:అధికారం కానీ, సంపద కానీ కొద్దిమంది వ్యక్తుల చేతుల్లో కేంద్రీకృతమైతే ఎలాంటి అనర్థాలు జరుగుతాయో ఇండిగో ఉదంతం తెలియజేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పైలట్లను దోపిడీ చేయవద్దని కేంద్ర ప్రభుత్వం గత సంవత్సరం సూచించినప్పటికీ, విమానయాన సంస్థలు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయలేదని ఆయన విమర్శించారు. ఫలితంగానే ఇండిగో కార్యకలాపాల్లో సమస్యలు తలెత్తాయని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ విషయంలో ఇండిగో వెనక్కి తగ్గకపోయినా, కేంద్రం మాత్రం తన ఆదేశాలను ఉపసంహరించుకుందని కేటీఆర్ విమర్శించారు. పైలట్ల విషయంలో ఏడాది క్రితం డీజీసీఏ కొన్ని షరతులు విధించిందని ఆయన గుర్తుచేశారు. దేశంలోని విమానయాన సంస్థలు టాటా, ఇండిగో చేతుల్లోనే ఉన్నాయని ఆయన అన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఉండాలని, అయితే అది నాణ్యతతో కూడుకుని ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు.

# బోయిన్ పల్లి మార్కెట్ లో చోరీ




హైదరాబాద్ పెన్ పవర్: తిరుమలగిరి పిఎస్ పరిధిలోని బోయిన్ పల్లి మార్కెట్ యార్డులో ఎంబిటీ దుకాణంలో చోరీ జరిగింది. నిన్న అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని దుండగులు దుకాణంలో ప్రవేశించి కౌంటర్ లో ఉన్న 2,30,000 నగదును అపహరించుకుని పరారయ్యారు. శనివారం తెల్లవారుజామున దుకాణానికి వచ్చి చూడగా షట్టర్ తాళాలు తెరిచి ఉండడంతో అనుమానం వచ్చి చూడగా దుకాణంలో చోరీ జరిగినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఘటన స్థలికి చేరుకున్న తిరుమలగిరి పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా దొంగతనం జరిగిన తీరును పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. సీసీ కెమెరాలలో నిందితుల దృశ్యాలు నమోదు కావడంతో పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు.

# గ్రీన్ సిటీగా రాజధాని అమరావతి

హైదరాబాద్ పెన్ పవర్:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్వప్నమైన ప్రజా రాజధాని అమరావతిని ఆకు పచ్చని నగరంగా తీర్చుదిద్దుతున్నామని అమరావతి అభివృద్ధి సంస్థ(ఏడీసీ) ఛైర్పర్సన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ డి.లక్ష్మీపార్థాసారథి అన్నారు. రాజధానిలో 30 శాతం అధిక ఆక్సిజన్ అందించే చెట్లతో సుందరీకరిస్తున్నామని నిషా?తులైన అధికారులను నియమించి రహదార్లు, పార్కులను ఆకర్షణీయమైన చెట్లతో బ్యూటిఫికేషన్ చేస్తున్నామని చెప్పారు. రోజ్ సొసైటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో సిద్ధార్థ హోటల్ మేనేజ్మెంట్ ప్రాంగణంలో ఫల, పుష్ప ప్రదర్శనలో అమరావతి నగరంలో ఏడీసీ చేపడుతున్న వివిధ గ్రీన్ ప్రాజెక్టులను సందర్శకులకు అవగాహన కల్పిస్తున్నారు. శుక్రవారం ఈ ప్రదర్శనలో ఏడీసీ స్టాల్ను ఆమె ప్రారంభించారు. ఇందులో అమరావతిలో నిర్మాణం జరుపుకుంటున్న ప్రభుత్వ భవనాలు, రహదార్ల వ్యవస్థ, పార్కులు, నర్సరీలు, వాగుల వెంబడి చేపడుతున్న సుందరీకరణల ఛాయాచిత్రాలను ఈ ప్రదర్శనలో ఉంచామన్నారు. నేటి తరం యువత పచ్చదనం పెంపొందించే అలవాటును చిన్నప్పటి నుంచే అలవరుచుకొని బావి తరాలకు ప్రాణవాయును అందించాలన్నారు. ఈ ప్రదర్శనకు వచ్చే వారికి ప్రధానంగా విద్యార్థులకు రాజధానిలో చేపడుతున్న పచ్చదనం అభివృద్ధి ప్రాజెక్టులను ఏడీసీ ఉద్యానవన అధికారులు క్షేత్రస్థాయిలో వివరిస్తానని పేర్కొన్నారు. ఈ ప్రదర్శనలో ఏడీసీ ఉద్యానవన విభాగం ఉప సంచాలకులు బి.శ్రీనివాసులు, జి.ఆండాళ్, సహాయ సంచాలకులు డి.నవీన్కుమార్, కె.స్వాతి, హార్టికల్చ ఆఫీసర్ ఎన్.కిషోర్కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## మేడ్చల్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

### రెండు ముక్కలైనా ట్రాక్టర్.. డ్రైవర్ స్పాట్ డెడ్



హైదరాబాద్ పెన్ పవర్: మేడ్చల్ జిల్లా శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని అలియాబాద్ చౌరస్తా దగ్గర ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అలియాబాద్ నుంచి శామీర్ పేట వైపు వెళ్తున్న ట్రాక్టర్ను శామీర్ పేట నుంచి వస్తున్న లారీ ఢీకొట్టింది. ట్రాక్టర్ అదుపు తప్పి రాంగ్ రూట్లోకి వెళ్లడంతో ఈ ప్రమాదం జరిగింది.ఈ ఘటనలో మహారాష్ట్రకు చెందిన ట్రాక్టర్ డ్రైవర్ ఆకాష్ (30) అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాద ధాటికి ట్రాక్టర్ ఇంజన్ రెండు ముక్కలైంది. ఈ ప్రమాదంతో రాజీవ్ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఇరువైపుల కిలో మీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. రోడ్డుకు అడ్డంగా ఉన్న ట్రాక్టర్ను క్రేన్ సహాయంతో పక్కకు తొలగించి ట్రాఫిక్?ను క్లియర్ చేశారు. ఘటన స్థలాన్ని పరిశీలించి ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. డ్రైవర్ మృతదేహాన్ని పోస్ట్ మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి

### పాల్గొన్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

సికింద్రాబాద్: పెన్ పవర్: డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ శనివారం వార్డు 4 పికెట్ చౌరస్తా, బోయిన్ పల్లి చౌరస్తా,వార్డు 2 రసూల్ పుర లోని అంబేద్కర్ గారి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ భారతదేశానికి వారు చేసిన సేవలను,భారత రాజ్యాంగం ద్వారా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి వారు చేసిన క ృషిని కొనియాడారు. భారత రాజ్యాంగం ద్వారానే భారత దేశంలో బడుగు, బలహీనవర్గాలు విద్య ఉద్యోగ రాజకీయాలలో మెరుగైన అవకాశాలు పొందుతున్నారని, భారత ప్రజాస్వామ్య వ్యవస్థ ఇంత పటిష్టంగా ఉందంటే వారు రచించిన రాజ్యాంగం ద్వారానేనని, ఎన్నో దేశాలు మన దేశ రాజ్యాంగాన్ని ఆదర్శంగా తీసుకుంటాయని, అటువంటి గొప్ప మహనీయుడు మన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు జంపన ప్రతాప్, ముప్పిడి మధుకర్,ప్రభు గుప్త, మారుతి గౌడ్, సత్యనారాయణ, ఆనంద్, శ్రీహరి, వినోద్, నయీమ్, రఫిక్, తౌఫిక్ ,శాంసన్ రాజు, మల్లేష్ , గోమతి ,వందన,స్వాతి, యూసఫ్ భాను తదితరులు పాల్గొన్నారు

# పాలేరూ డివిజన్ ప్రైవేట్ పాఠశాలల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

## దమ్మాయిగూడెం సరస్వతి విద్యాలయం క్యారెస్పాండెంట్ శ్రీనివాస్ కార్యదర్శిగా ఎంపిక





**ఖమ్మం,పెన్ పవర్, డిసెంబర్ 6:**తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఖమ్మం నగరంలోని ది మెరిట్ స్కూల్ లో జరిగిన సమావేశంలో పాలేరూ డివిజన్ ప్రైవేట్ పాఠశాలల మేనేజ్మెంట్ కమిటీను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నిక ప్రక్రియ సాఫీగా, సమగ్ర సమన్వయంతో జరిగినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందరరేగా కొత్తగా ఎన్నికైన కమిటీ లో అధ్యక్షుడిగా ముదిగొండ లిటిల్ ఇండియన్ స్కూల్ కు చెందిన శివకృష్ణ,కార్యదర్శిగా దమ్మాయిగూడెం శ్రీ సరస్వతి విద్యాలయం క్యారెస్పాండెంట్ శ్రీనివాస్,కోశాధికారిగా కూసుమంచి ప్రగతి స్కూల్ కు చెందిన సీతారాములు ఎంపికయ్యారు.పాలేరూ డివిజన్ లోని అన్ని ప్రైవేట్ పాఠశాలల మేనేజ్మెంట్లు పాల్గొని, పూర్తిస్థాయి ఐకమత్యంతో కమిటీని ఎన్నుకోవడం విశేషం.నూతన కమిటీ డివిజన్లోని విద్యా ప్రమాణాల అభివృద్ధికి కృషి చేస్తామని సభ్యులు తెలిపారు.సమావేశానికి ఖమ్మం జిల్లా ప్రైవేట్ పాఠశాలల అధ్యక్షులు గుర్రం కాంతారావు, కోశాధికారి వై నాసరయ్య ప్రత్యేక అతిథులుగా హాజరై, ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ, పాఠశాలల అభివృద్ధిలో వారిదే కీలకపాత్ర అని పేర్కొన్నారు.

# నిర్మల్లో 63వ హెూం గార్డుల రైజింగ్ డే ఘనంగా నిర్వహణ



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రజా భద్రత, విపత్తు నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ వంటి అనేక కీలక రంగాల్లో హెూం గార్డులు పోలీస్ శాఖకు మద్దతుగా నిలుస్తూ, అంకిత భావం, క్రమశిక్షణ, నిస్వార్థ సేవలతో సమాజానికి విశేష సేవలను అందిస్తున్నారు. హెూం గార్డుల ఈ మహెూన్నత సేవలకు గుర్తింపు తెలుపుతూ, నేడు నిర్మల్ జిల్లా సాయుధ పోలీసు కార్యాలయంలో 63వ హెూం గార్డుల రైజింగ్ డే ను ఘనంగా నిర్వహించారు.మొదటగా ఉదయం పరేడ్తో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ముందుగా హెూం గార్డులు జిల్లా పోలీసు అధికారి, డా.జి.జానకి షర్మిల కి గౌరవ వందనం సమర్పించారు.తరువాత జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నేరాల నివారణ, లా అండ్ ఆర్డర్ నిర్వహణ, కమ్యూనిటీ పోలీసింగ్, విపత్తు స్పందన, అత్యవసర సేవల్లో అసాధారణ కర్తవ్య నిబద్ధతతో పని చేసే ప్రతి ఒక్క హెూమ్ గార్డు అధికారికి నా ప్రత్యేకమైన సెల్యూట్ తెలియ జేస్తున్నాను అని అన్నారు.హెూం గార్డుల సంక్షేమం మరియు నైపుణ్యాభివృద్ధికి పోలీస్ శాఖ తరఫున పూర్తి స్థాయి మద్దతు ఎప్పుడూ ఉంటుందని, ఫిట్నెస్, ఐక్యతను పెంపొందించే విధంగా హెూం గార్డు అధికారులు ఉండాలన్నారు.అనంతరం హెూం గార్డు అధికారులు వారి సంక్షేమం నిమిత్తం జిల్లా ఎస్పీ కి వినతి పత్రాలు అందజేశారు. హెూం గార్డుల సంక్షేమం పట్ల ఇది వరకే జిల్లా ఎస్పీ డా. జానకి షర్మిల గారి ప్రత్యేక చొరవతో హెూం గార్డుల కుటుంబాల కోసం పలు సంక్షేమ కార్యక్రమాలు ప్రత్యేకంగా చేపట్టడం జరిగింది.అందులో భాగంగా...హెూం గార్డు కుటుంబాలకు చెందిన ప్రతిభావంతులైన 20 మంది విద్యార్థులకు, అలాగే సేవలో ఉండగానే మరణించిన హెూం గార్డుల పిల్లలకు ప్రతి ఒక్కరికీ ?10,000 చొప్పున విద్యా సహాయ చెక్కులు నవీన్ జ్యువెలర్స్ యాజమాన్యం సహకారంతో అందజేశారు

# సైబరాబాద్ లో హెూం గార్డ్స్ దినోత్సవం

**హైదరాబాద్ పెన్ పవర్:**సైబరాబాద్ కమిషనరేట్ లో హెూంగార్డ్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కమిషనరేట్ లో హెూం గాడ్స్ ప్రదర్శించిన పరేడ్ తిలకించిన పోలీస్ కమిషనర్ మొహంతి హెూం గాడ్స్ ఉద్దేశించి మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు సహాయం చేయడంతో పాటు విపత్తుల సమయంలో ప్రజలకు రక్షణ కల్పించడంలో అత్యవసర సేవలను అందించడంలో హెూంగార్డ్స్ ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని చెప్పారు. 1946లో పూర్వపు బొంబాయి ప్రెసిడెన్సీలో పౌర అల్లర్లు మత ఘర్షణలను అదుపు చేయడంలో పోలీసులకు సహాయం చేయడానికి ఒక పౌర స్వఛ్ఛంద దళంగా ఏర్పాటు చేయబడింది 1962లో చైనా దురాక్రమణ తరువాత ఉన్న అన్ని స్వఛ్ఛంద సంస్థలను హెూం గార్డ్స్ అనే ఒకే అఖిల భారత బలగంగా విలీనం చేయాలని అన్ని రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలకు సూచించబడింది

# నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో లో గంజాయి పట్టివేత

**హైదరాబాద్ పెన్ పవర్:** పలకలూరు రోడ్ లో గంజాయి అమ్ముతున్నారన్న సమాచారం మేరకు దాడులు నిర్వహించి ముప్పిరి సుబ్బారావు (38) అనే వ్యక్తిని అరెస్ట్ చేశామని సౌత్ డీఎస్పీ బాణోదయ వెల్లడించారు. సుబ్బారావు వద్ద నుండి సుమారు 4 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నాం. సుబ్బారావు కూలిపనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు... గంజాయి అమ్మితే డబ్బులు ఎక్కువ వస్తూ ఉండటంతో గంజాయి ఒరిస్సా నుండి తెచ్చి విక్రయిస్తున్నాడు. నిందితుడికి సహాయం చేస్తున్న మరియు గంజాయి వినియోగిస్తున్న మరో 7గురిని కూడా అరెస్ట్ చేశాం. అరెస్ట్ చేసిన వారిలో ఐదుగురిపై హత్యయత్నం మరియు హత్య కేసులలో రౌడీ షీట్లు తెరవబడి ఉన్నాయి. నిందితుడుకి గంజాయి సేవించే అలవాటు ఉండటంతో అతను సేవించడానికి తెచ్చుకొని దానిలో కొంత భాగం గంజాయిని బయట వ్యక్తులకు అమ్ముతున్నాడు. గంజాయి మొత్తని ఒరిస్సా లోని అల్సంధాపూర్ అనే చోట నుండి కిలో 2000/- రూపాయలకు కొనుగోలు చేశాడు.. గంజాయి సప్లై చేసే వారిపై నిఘా పెంచాం...గంజాయి విక్రయించిన ఎవరైనా వాడిన చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

# ఏకగ్రీవానికి వేలం పాట 35 మంది పై కేసు నమోదు

**సిద్దిపేట: పెన్ పవర్:**ఎన్నికల నియమావళి ఉల్లంఘించిన సిద్దిపేట అర్బన్ మండలం పాండవపురం(బొగ్గులోనిబండ) చెందిన 35 మంది పై చేసిన త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసారు. పాండవపురం గ్రామస్తులు సర్పంచ్ పోటీకి వేలం పాట నిబంధన పెట్టారు. అందె శంకరయ్య అనే వ్యక్తి సర్పంచ్ పదవి కోసం 16 లక్షలు పాట పాడి నామినేషన్ వేసాడు. ఇక ఊర్లో ఎవరు నామినేషన్ వేయవద్దు అంటూ గ్రామస్తులు నిబంధన పెట్టారు. బైరి రాజు అనే వ్యక్తి మొదట ఒప్పుకొని తర్వాత విభేదించి నామినేషన్ వేసాడు. దాంతో గ్రామస్థులు బైరి రాజు పై ఆగ్రహం వ్యక్తం చేపారు. కుల బహిష్కరణ చేసారు. విషయం తెలుసుకుని త్రి టౌన్ పోలీసులు కేసు నమోదు చేసారు. తొమ్మిది బైకులు, రెండు ఆటోలు స్వాధీనం చేసుకున్నారు.

# రాణిగంజ్ లో అంబేద్కర్ కు నివాళులు

**సికింద్రాబాద్ పెన్ పవర్:**బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి. మహెూన్నత భారత రాజ్యాంగ కర్త బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందరరేగా. రాంగోపాల్ పేట్ డివిజన్లో రాణిగంజ్ కూడలి ప్రాంతంలో డివిజన్ ఎస్సీ మోర్చా అధ్యక్షులు ఎం.దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక కార్పొరేటర్ చీరా సుచిత్ర శ్రీకాంత్ అంబేద్కర్ కి పుష్ప మాలలతో నివాళులు అర్పించారు. ఈ సందరరేగా వారి ఉన్నత ఆశయాలను. అభ్యుదయ భావాలను మరింత ముందుకు తీసుకువెళ్లాలని ప్రజలను కోరడం జరిగింది. కార్యక్రమంలో. రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు శ్రీ చీర శ్రీకాంత్, జిల్లా సహా కోశాధికారి ఎస్ఆర్ మల్లేష్, జిల్లా యువ మోర్చా నాయకులు డిఆర్ శ్రవణ్, ప్రధాన కార్యదర్శులు. ప్రవీణ్, ఉపాధ్యక్షులు ఆకుల ప్రతాప్. ఆనంద్ వ్యాస్. ఎస్వి నరేష్. దయానంద రావు , వినయ్ కావేరి. మనోజ్ ఉపాధ్యాయ దొంతి సాగర్. నరేంద్ర పాల్. మరియు మహిళా నాయకులు పాల్గొన్నారు

## చుక్కలను అంటుతున్న టికెట్ ధరలు..




**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండిగో విమానాల రద్దుతో ఏర్పడిన సంక్షోభాన్ని ఇతర విమానయాన సంస్థలు అవకాశంగా మలుచుకున్నాయి. టికెట్ ధరలను భారీగా పెంచాయి. దీనివల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించింది. విమానయాన సంస్థలపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ క్రమంలో, ఇండిగో సర్వీసులు రద్దయిన మార్గాల్లో టికెట్ ధరలను కేంద్రం క్రమబద్ధీకరించింది. కొత్తగా నిర?యించిన ఛార్జీలను తప్పనిసరిగా పాటించాలని అన్ని విమానయాన సంస్థలకు ఆదేశాలు జారీ చేసింది. పరిస్థితులు పూర్తిగా సాధారణ స్థితికి వచ్చేవరకు ఈ ఆదేశాలు పాటించాలని తెలిపింది. ఇండిగో సర్వీసుల రద్దు కావడంతో ఇతర విమానయాన సంస్థలు టికెట్ ధరలను భారీగా పెంచేశాయి. సాధారణ ధరల కంటే ఏకంగా మూడు నుంచి పది రెట్లు అధికంగా టికెట్లు విక్రయిస్తున్నాయి. ప్రధాన నగరాల మధ్య ఒక్కరోజు ప్రయాణానికి సంబంధించిన టికెట్ ధరలు ఆకాశాన్ని తాకాయి. శుక్రవారం ఢిల్లీ - బెంగళూరు విమాన టికెట్ ధర రూ. 1,02,000, చెన్నై - ఢిల్లీకి రూ. 90,000 లకు చేరింది. ఢిల్లీ %--% ముంబై టికెట్ ధర ఏకంగా రూ. 54,222 పలికింది. ముంబై - శ్రీనగర్ మార్గంలో సాధారణంగా రూ. 10 వేల లోపు ఉండే టికెట్ ధర, ఇప్పుడు రూ. 62,000కు పెరిగింది.

## రూపాయి ఒత్తిడిలో ఉంది...



**హైదరాబాద్ పెన్ పవర్::** అమెరికా డాలర్ తో పోలిస్తే రూపాయి విలువ రికార్డు స్థాయి కనిషా'నికి పడిపోయిన విషయం తెలిసిందే. డాలర్ తో రూపాయి మారకం విలువ ప్రస్తుతం 89.95 గా ఉంది. రెండు రోజుల క్రితం ఈ విలువ 90 కి చేరింది. సమీప భవిష్యత్తులో ఈ మారకం విలువ రూ. 91కి చేరుతుందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తాజాగా ఈ విషయంపై స్పందించారు. రూపాయి పతనం పూర్తిగా ప్రతికూలం కాదని చెప్పారు. హిందుస్థాన్ టైమ్స్ లీడర్ షిప్ సదస్సులో మాట్లాడుతూ.. రూపాయి పతనం వల్ల భారత దేశంలోని ఎగుమతిదారులకు ప్రయోజనకరమేనని మంత్రి అభిప్రాయపడ్డారు. భారత రూపాయి మారకం విలువ ఇటీవల అమెరికన్ డాలర్‌తో పోలిస్తే చారిత్రాత్మక కనిష' స్థాయికి పడిపోయింది. ఈ డిసెంబర్ 3న రూపాయి రూ. 90.43 వద్ద కనిష్ట స్థాయిని తాకింది. రూపాయి బలహీనపడటం వల్ల దిగుమతులు ఖరీదైనవిగా మారతాయి, ఇది ద్రవ్యోల్బణాన్ని పెంచుతుంది మరియు విదేశాలలో చదువుతున్న విద్యార్థులు, అంతర్జాతీయ ప్రయాణికుల బడ్జెట్‌లపై ప్రభావం చూపుతుంది. అయితే, బలహీనమైన రూపాయి భారతీయ ఎగుమతిదారులకు ప్రయోజనం చేకూర్చే అవకాశం ఉంది. ఎందుకంటే వారి ఉత్పత్తులు అంతర్జాతీయ మార్కెట్లలో చౌకగా మారతాయి

# భారత్ ఐటీ నిపుణుల్లో టెన్షన్

**హైదరాబాద్ పెన్ పవర్:**
అమెరికాలో హెచ్-1బీ వీసాల వినియోగంపై మరోసారి తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. అగ్రశ్రేణి టెక్ కంపెనీలు స్థానిక అమెరికన్ ఉద్యోగులను తొలగిస్తూ, అదే సమయంలో వేల సంఖ్యలో విదేశీ నిపుణులను నియమించుకోవడంపై సీనియర్ సెనేటర్ రూబెన్ గాలెగో తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ విధానంపై పూర్తిస్థాయిలో దర్యాప్తు జరపాలని ఆయన ట్రంప్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ పరిణామం హెచ్-1బీ వీసాలపై ఎక్కువగా ఆధారపడే భారతీయ టెక్ నిపుణులపై ప్రత్యక్ష ప్రభావం చూపే అవకాశం ఉంది. ఈ మేరకు కార్మిక శాఖ కార్యదర్శి, యూఎస్‌సీఐఎస్ డైరెక్టర్, అటార్నీ జనరల్‌కు రాసిన లేఖలో గాలెగో పలు కీలక అంశాలను ప్రస్తావించారు. "అమెరికా ఆర్థిక వ్యవస్థ వ ృద్ధికి నైపుణ్యం కలిగిన వలసదారులు అవసరమే. కానీ, ఆ కార్యక్రమాలు అమెరికన్ ఉద్యోగులను తొలగించడానికి లేదా వారి స్థానాన్ని భర్తీ చేయడానికి ఒక మార్గంగా మారకూడదు" అని ఆయన స్పష్టం చేశారు. కొన్ని పెద్ద టెక్ కంపెనీలు లక్షలాది మంది స్థానిక




ఉద్యోగులను తొలగించాయని, అదే సమయంలో 2025 ఆర్థిక సంవత్సరంలో 30,000 మందికి పైగా విదేశీ నిపుణులకు హెచ్-1బీ వీసాలు పొందాయని ఆయన ఆరోపించారు.
ఈ కంపెనీలలో యువ అమెరికన్ ఉద్యోగుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయిందని గాలెగో గణాంకాలతో సహా వివరించారు. 2023 జనవరిలో 21-25 ఏళ్ల మధ్య వయసున్న ఉద్యోగుల వాటా 15 శాతం ఉండగా, 2025 జులై నాటికి అది 6.7 శాతానికి పడిపోయిందని తెలిపారు. ఒకవైపు అమెరికన్ యువతకు ఉద్యోగాలు దొరక్క ఇబ్బంది పడుతుంటే, కంపెనీలు విదేశీ నియామకాలకు ప్రాధాన్యత ఇవ్వడంపై ఆయన ప్రశ్నలు లేవనెత్తారు. హెచ్-1బీ వీసాల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు ప్రారంభించిన 'ప్రాజెక్ట్ ఫైర్‌వాల్' అమలు తీరుపై ప్రభుత్వానికి పలు ప్రశ్నలు సంధించారు. ఈ పరిణామాలను భారత ఐటీ పరిశ్రమ నిశితంగా గమనిస్తోంది. అమెరికాలో హెచ్-1బీ వీసాలు పొందుతున్న వారిలో భారతీయులే అత్యధికం. ఒకవేళ అక్కడి ప్రభుత్వం నిబంధనలను కఠినతరం చేస్తే, అమెరికాలో ఉద్యోగాలు ఆశిస్తున్న వేలాది మంది భారతీయ ఇంజనీర్లు, ఐటీ నిపుణుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది.

# పంచాయితీ ఎన్నికల్లో మాజీ మంత్రి జగదీశ్వరరెడ్డి తండ్రి

**నల్గొండ, డిసెంబర్ 6 పెన్ పవర్:**
తెలంగాణలో ఎక్కడ చూసినా గ్రామ సర్పంచ్ ఎన్నికల హడావిడి కనిపిస్తోంది.. సూర్యాపేట జిల్లా నాగారం గ్రామ పంచాయతీ జనరల్ రిజర్వ్ అయింది. ఈ గ్రామానికి చెందిన 95 ఏళ్ల గుంటకండ్ల రామ చంద్రారెడ్డి సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్నారు. ఆయన ఎవరో కాదు.. మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి తండ్రి రామ చంద్రారెడ్డి. రాష్ట్రంలో అత్యధిక వయస్సు కలిగిన సర్పంచ్ పదవి అభ్యర్థిగా రికార్డులకు ఎక్కారు. యువత రాజకీయాల్లో ఆసక్తి చూపుతున్న సమయంలో.. తనకు వయసుతో సంబంధం లేదని, యువకుల కంటే ఎక్కువ ఉత్సాహంగా నేను పనిచేస్తానని 95 ఏళ్ల రామచంద్రారెడ్డి పేర్కొన్నారు.. వయస్సు అనేది జస్ట్ నెంబర్ మాత్రమేనని అంటున్నారు. ఆది నుంచి సామాజిక సేవ చేసే నేపథ్యం కలిగిన కుటుంబమని పేర్కొన్నారు. ఈ వయసులో కూడా చాలా చక్కగా, తన పని తాను చేసుకుంటూ ఉత్సాహంగా ఉన్నారు.. ప్రజా సేవ



చేయాలనే తపన ఉందని.. అందుకే.. గ్రామాభివ ృద్ధి కోసం.. ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు చెప్పారు. గ్రామంలో తొలి ప్రభుత్వ పాఠశాల, ఆసుపత్రి భవనాలను రామచంద్రారెడ్డి కుటుంబీకులే నిర్మించారు. గ్రామస్తులతో రామచంద్రారెడ్డి. రైతుగా, టీచరుగా.. వైద్యుడిగా గ్రామస్తులతో మమేకమయ్యారు. అనేక సామాజిక సేవ కార్యక్రమాలను చేపట్టారు.. గ్రామంలో ఏకగ్రీవంగా ఎన్నుకునే అవకాశం ఉన్నప్పటికీ %ో% ప్రజాస్వామ్య సూర్తీ నిలబెట్టేందుకు ఎన్నికలకు వెళ్తున్నానని రామచంద్రారెడ్డి చెబుతున్నారు.. సతీమణి సుశీల ఫౌండేషన్ తరపున గ్రామంలో అనేక కార్యక్రమాలను చేపట్టారని.. గ్రామాభివ ృద్ధిలో రామచంద్రారెడ్డి కీలక పాత్ర ఉందని, ఇక ఎన్నిక లాంఛనమేనని గ్రామస్తులు చెబుతున్నారు. తనకే లాంటి కుటుంబ బాధ్యతలు లేవని, సెంచరీ వయసుకు సమీపంలో ఉన్న తాను.. తన శేష జీవితాన్ని పూర్తిగా ప్రజాసేవకే అంకితం చేస్తానని ఈ 95 ఏళ్ల నవ యువకుడు.. రామచంద్రారెడ్డి చెప్పుకొచ్చారు.

# ఎన్నికల అధికారులకు శిక్షణ: జిల్లా కలెక్టర్ కె. హైమావతి

**సిద్దిపేట: పెన్ పవర్:** సిద్దిపేట ఐడిఓసి మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి, అబ్జర్వర్ హరితల సమక్షంలో గ్రామపంచాయితీ ఎన్నికలకు సంబంధించిన 2వ విడత పోలింగ్ సిబ్బంది-ప్రిసైడింగ్ అధికారులు పిఓ, అదనపు ప్రిసైడింగ్ అధికారులు ఓపిఓ, ర్యాండమైజేషన్ ప్రక్రియను కంప్యూటరైజ్డ్ విధానంలో పారదర్శకంగా నిర్వహించారు.
ఈ సందరరేగా రెండవ విడత ఎన్నికలకు ప్రిసైడింగ్ అధికారులు పిఓ, 1973, అదనపు ప్రిసైడింగ్ అధికారులు ఓపిఓ,2436 మొత్తం 4409 మంది సిబ్బందిని మరియు మూడవ విడత ఎన్నికల కొరకు ప్రిసైడింగ్ అధికారులు పిఓ, 1718, అదనపు ప్రిసైడింగ్ అధికారులు




ఓపిఓ,2123 మొత్తం 3841 మంది సిబ్బందికి ర్యాండమైజేషన్ నిర్వహించడం జరిగింది.
ఇప్పటికే మొదటి విడతలో ప్రిసైడింగ్ అధికారులు పిఓ, 1718, అదనపు ప్రిసైడింగ్ అధికారులు ఓపిఓ, 1957 మొత్తం 3676 మంది సిబ్బందికి ర్యాడమైజేషన్ నిర్వహించి శిక్షణను కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. తరువాత కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ, జిల్లాలో మూడు విడతల్లో నిర్వహించనున్న గ్రామపంచాయితీ ఎన్నికలను పూర్తిస్థాయిలో శాంతియుతంగా, నిబంధనలకు లోబడి, సమర్ధవంతంగా నిర్వహించేందుకు ప్రతి శాఖ కూడా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ర్యాండమైజేషన్ అనంతరం పిఓ, ఏపిఓ, ఓపిఓలకు కేటాయింపులు తుది జాబితాల రూపంలో సంబంధిత శాఖలకు పంపిణీ చేయబడినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, జిల్లా పంచాయితీ అధికారి రవీందర్, విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాం ను తనిఖీ చేసిన అదనపు రెవెన్యూ కలెక్టర్ లక్ష్మి కిరణ్







**కరీంనగర్ పెన్ పవర్:** జిల్లా కేంద్రం కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఉన్న ఈవీఎం గోదాంను శనివారం అదనపు కలెక్టర్ రెవిన్యూ, లక్ష్మి కిరణ్, ఆర్డిఓ కే.మహేశ్వర్ తో రాజ కీయ పార్టీ ప్రతినిధిలతో కలసి పరిశీలించారు.
ఈ సందరరేగా అదరపు కలెక్టర్ రెవిన్యూ లక్ష్మి కిరణ్ మాట్లాడుతూ. ఎన్నికల సంఘం మార్గనిర్ధేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం, వివిప్యాట్ గోదాంను తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవిఎం ల రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోదా%శీ% వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు. ఈవిఎం గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈవియం గదుల వి వి ప్యాట్ గదుల ఏర్పాట్లను పర్యవేక్షించారు.
ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కె.మహేశ్వర్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మడుపు మోహన్, బిఆర్ ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్, బిజెపి పార్టీ ప్రతినిధి నాంపల్లి శ్రీనివాస్, సిపిఐఎం పార్టీ ప్రతినిధి మిల్కురి వాసుదేవ రెడ్డి, ఎంఐఎం పార్టీ ప్రతినిది బర్కత్ ఆలీ, బిఎస్పీ పార్టీ ప్రతినిధి సిరిసిల్ల రాజయ్య ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్లోబల్ సమ్మిట్ పనులను పరిశీలించిన మంత్రి పొంగులేటి

**రంగారెడ్డి: పెన్ పవర్:**రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం ఫోర్త్ సిటీ గ్లోబల్ సమ్మిట్ పనులను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. మంత్రి మాట్లాడుతూ భారత్ ఫ్యూచర్ సిటీ – తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్. ఇండిగో ఫ్లైట్స్ సమస్య – గ్లోబల్ సమ్మిట్ పై ప్రభావం చూపకుండా సీఎం రేవంత్ రెడ్డి నిన్న రివ్యూ చేశారు. ఇండిగో ఫ్లైట్స్ ఎక్కడెక్కడ ఇబ్బందులు ఉన్నాయో.. అక్కడ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు.
కేంద్ర విమానయాన శాఖ మంత్రి తో తెలంగాణ డిప్యూటీ సీఎం ఇప్పటికే మాట్లాడారు. ఈ రోజు కూడా ఫాలో అప్ చేస్తున్నాం. ఇండిగో ఎఫెక్ట్ లేకుండా ఏర్పాటు చేస్తున్నాం. విదేశాల ప్రతినిధులు రాబోతున్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేస్తున్నాము. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టమాకంగా గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తుంది.. అనేక రంగాల్లో దిగ్గజలను ఆహ్వానించామని అన్నారు.



తెలంగాణ ప్రభుత్వం 2034 – 2047 వరకు రెండు విభాగలుగా అభివ ృద్ధి ప్రణాళికలు. 2047 వరకు 3 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా అభివ ృద్ధి చేసేందుకు. తెలంగాణ ప్రభుత్వం భవిష్యత్ లో చేయబోయే అభివ ృద్ధి, ఆలోచనలు.. దేశానికి ప్రపంచానికి తెలియజేస్తున్నాం. ఒక బుక్ రూపంలో అభివృద్ధి విజన్ ప్రాజెక్ట్ ను ఈ సమ్మిట్ లో విడుదల చేస్తున్నాం. రేపు సాయంత్రం డ్రై రన్ చేసి, ప్రపంచంలోనే రోల్ మోడల్ సమ్మిట్ గా ఇది నిర్వహించబోతున్నాం. అధికారులు 24 గంటలు పనిచేస్తూ ఏర్పాట్లు చేస్తున్నారని అన్నారు.

# పోలికపాడు గ్రామ సర్పంచ్ అభ్యర్థి బంగారయ్య గెలిపించండి



**హైదరాబాద్ పెన్ పవర్:**భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందరరేగా వర్ధంతి సందరరేగా గోపాల్పేట మండలం పోల్కేపాడు గ్రామంలో ఘనంగా నివాళులు అర్పించిన అఖిలపక్షఐక్యవేదిక. ఈ సందరరేగా సతీష్ యాదవ్ మాట్లాడుతూ, ఏడు దశాబ్దాలుగా అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పేదల బతుకులు లో ఆశలు నింపుతున్నాయని, వారికి రిజర్వేషన్ల పరంగా కూడు గూడు గుడ్డ దొరుకుతుందని చెప్తూ, అలాగే రాజ్యాంగంలోని లోసుగులను ఉపయోగించుకుని అక్రమార్కులు చేస్తున్న అవినీతిని ఎండగడుతూ వారు సమాజం కోసం చేసిన మంచి పనికై ఈరోజు పోలికేపాడు వచ్చి బంగారయ్య గెలుపుకు పనిచేస్తున్నామని, 40 సంవత్సరాలుగా ఒక గ్రామంలో పట్టిపీడిస్తున్న శని ని వదిలించాలని ప్రజలకు పిలుపునిస్తున్నామని ఈ సందరరేగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు డాక్టర్ సతీష్ యాదవ్, బీ.ఎస్పీ అసెంబ్లీ ఇంచార్జ్ మైబూస్ గారు, వెంకటేశ్వర్లు, పోల్కేపాడు గ్రామ సర్పంచ్ అభ్యర్థి బంగారయ్య, కురుమయ్య, రామస్వామి, నాగరాజు, రమేష్ ఎమ్మార్పీఎస్ నాయకులు, యాదవ సంఘం నాయకులు, పోలికేపాడు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సాయి ఈశ్వర చారి మృతికి మూడు రోజులు సంతాప సభలు:



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ రాష్ట్రంలో బీసీల 42 శాతం రిజర్వేషన్ కోసం ఆత్మార్పణ చేసుకున్నసాయి ఈశ్వర చారి మ ృతికి మూడు రోజులు సంతాప సభలు:
జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఢిల్లీ ఇంచార్జ్ కర్రి వేణుమాధవ్.తెలంగాణలో 42% స్థానిక సంస్థలో బీసీల రిజర్వేషన్ కోసం ఆత్మార్పణ చేసుకొని అమరుడైన సాయి ఈశ్వర చారి మరణం పై మూడు రోజులు పాటు తెలుగు రాష్ట్రాల్లో సంతాప సభలు నిరసనలకు నివాళులు అర్పించవలసిందిగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు: రాజ్యసభ ఎంపీ ఆర్. క ృష?య్య, మరియు జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఢిల్లీ ఇంచార్జ్ కర్రి వేణుమాధవ్ పిలుపునిచ్చారు.

## కరెంట్ షాక్ తో యువకుడు మృతి పరామర్శించిన ఎమ్మెల్యే.




**హైదరాబాద్ పెన్ పవర్:**వనపర్తి పట్టణం 2వ వార్డుకు చెందిన కమ్మరి వంశీ చారి శుక్రవారం రాత్రి కరెంట్ షాక్ తో మ ృతి చెందారు. వనపర్తి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి కృష్ణ చే విషయం తెలుసుకున్న వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి శనివారం వనపర్తి జిల్లా ఆస్పత్రి వద్ద కుటుంబ సభ్యులను పరామర్శించి, మార్చ్యురులోని మ ృతదేహాన్ని చూస్తూ సంతాపం వ్యక్తం చేశారు.కుటుంబానికి ప్రభుత్వపరమైన సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రంజిత్ హరీష్ రాఖి వెంకీ తదితరులు ఉన్నారు.

## శంషాబాద్ విమానా శ్రయంనుంచి ఆర్టీసీ బస్సులు

**హైదరాబాద్ పెన్ పవర్:**ఇండిగో విమానాల రద్దుతో ఎయిర్ పోర్ట్ కు చేరుకున్న ప్రయాణికుల కోసం తెలంగాణ ఆర్టీసీ ముందుకొచ్చింది. ప్రయాణికులను తమ తమ గమ్యస్థానాలకు చేర్చేందుకు శంషాబాద్ ఎయిర్ పోర్ట్ యాజమాన్యం ఆర్టీసీ స్లీపర్ బస్సులను అందుబాటులో ఉంచింది. మధ్యాహ్నం 2:30 కు ఎయిర్ పోర్ట్ నుండి చెన్నై, బెంగళూరు కు బయలుదేరాయి. సాయంత్రం నాలుగు గంటల నుండి రాజమండ్రి, కాకినాడ, వైజాగ్ లకు అదనపు బస్సులు నడుస్తాయని అధికారులు వెల్లడించారు శంషాబాద్ ఎయిర్ పోర్ట్ అరైవిల్ పిల్లర్ నెంబర్ 8 వద్ద బస్సులు అందుబాటులో ఉంటాయని ఎయిర్ పోర్ట్ ఆధికారులు వెల్లడించారు.

## డివైడర్‌ను ఢీకొట్టిన కారు.. మంటలలో చిక్కుకుని పోలీస్ అధికారి సజీవదహనం

**హైదరాబాద్ పెన్ పవర్:**పోలీస్ అధికారి డ్రైవ్ చేస్తున్న కారు డివైడర్‌ను ఢీకొట్టింది. దీంతో మంటలు అంటుకున్నాయి. ఆ కారులో చిక్కుకున్న ఆయన సజీవ దహనమయ్యారు. పోలీసులు ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నారు కర?టకలోని ధార్వాడ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. హావేరి లోకాయుక్త కార్యాలయంలో ఇన్స్పెక్టర్ సలీమత్ పనిచేస్తున్నారు. శుక్రవారం రాత్రి హుబ్బళ్లి వైపు కారులో ప్రయాణించారు.కాగా, అన్నీగేరి శివారులోని జాతీయ రహదారిపై ఆ కారు అదుపుతప్పింది. హ్యుందాయ్ ఐ20 డివైడర్‌ను ఢీకొట్టడంతో మంటలు చెలరేగాయి. స్థానికులు కొందరు సహాయం చేసేందుకు ప్రయత్నించారు. అయితే మంటలు ఎగసిపడటంతో వెనక్కి తగ్గారు.మరోవైపు పోలీసులు, ఫైర్ సిబ్బంది అక్కడకు చేరుకున్నారు. మంటలను ఆర్పివేశారు. కారు డ్రైవింగ్ సీటులో ఉన్న కాలిన సలీమత్ మ ృతదేహాన్ని వెలికితీశారు. పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గదగ్‌లోని కుటుంబ సభ్యులను కలిసేందుకు కారులో ఆయన వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు పోలీస్ అధికారి తెలిపారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## రాజ్యాంగ స్ఫూర్తిని గౌరవించేది బిజెపి - ఉల్లంఘించేది కాంగ్రెస్

**హైదరాబాద్ పెన్ పవర్:**డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా, ఆ మహనీయుడి చిత్రపటానికి భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు డా. గౌతం రావు , వేముల అశోక్ , ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కాంతి కిరణ్ , ఎస్సీ మోర్చా సీనియర్ నాయకులు చింతా సాంబమూర్తి తదితర ప్రముఖ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు మాట్లాడుతూ రాజ్యాంగ సూర్తిని గౌరవించేది బిజెపి %--% ఉల్లంఘించేది కాంగ్రెస్ అని విమర్శించారు.బాబాసాహెబ్ అంబేద్కర్ గారు రూపొందించిన రాజ్యాంగం భారత ప్రజలందరికీ సమానత్వం, న్యాయం, మౌలిక హక్కులు అందించింది. అయితే ఈ రాజ్యాంగాన్ని వరుసగా ఉల్లంఘించిన కాంగ్రెస్ పార్టీ దాదాపు 60 సంవత్సరాలు దేశాన్ని పాలించిన సమయంలోనే, అంబేద్కర్ గారు రూపొందించిన రాజ్యాంగాన్ని అనేకసార్లు మార్చే ప్రయత్నం చేసింది. ఎమర్జెన్సీ విధించి మౌలిక హక్కులను తొక్కిన ఘనత కూడా కాంగ్రెస్‌కే సొంతం.అంబేద్కర్ గారికి భారతరత్న ఇవ్వని పార్టీ – కాంగ్రెస్, 1955లో నెహ్రూ గారికి, తరువాత ఇందిరా గాంధీకి భారతరత్న ఇచ్చినా, రాజ్యాంగ నిర్మాత, నిష్కళంక దేశభక్తుడు అంబేద్కర్ కు దేశ అత్యున్నత పురస్కారం ఇచ్చే ప్రయత్నం చేయలేదు.భారత రాజ్యాంగానికి, సామాజిక న్యాయ సంస్కరణలకు డాక్టర్ అంబేద్కర్ అసమానమైన కృషి చేసినప్పటికీ, కాంగ్రెస్ ఆయనకు దక్కాల్సిన గుర్తింపును ఇవ్వలేదు. 1990లో బిజెపి మద్దతుతో డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు మరణానంతరం భారతరత్న లభించింది. అంబేద్కర్ గారి స్మారకాలను 'పంచతీర్థాలు'గా నిలిపిన ఘనత ప్రధాని నరేంద్ర మోదీ గారిది.నరేంద్ర మోదీ ప్రభుత్వం రావడంతో అంబేద్కర్ గారిని విశ్వవ్యాప్తంగా గౌరవించడానికి అనేక కార్యక్రమాలు చేపట్టింది.మహూలో భారీ స్మారక నిర్మాణం, నాగ్‌పూర్‌లో వారి జీవితానికి సంబంధించిన క్షేత్ర అభివ ృద్ధి, ముంబైలో స్మారక ప్రాజెక్టు, లండన్‌లో అంబేద్కర్ గారు చదువుకున్న ఇంటిని భారత ప్రభుత్వం కొనుగోలు చేసి మెరుగైన లైబ్రరీగా ఏర్పాటు, ఇవన్నీ ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం అంబేద్కర్ ఆలోచనలను ఎంత గౌరవిస్తుందో చూపుతాయి.దళిత–బీసీ వర్గాల కోసం పోరాడేది బిజెపి, మాటలు చెప్పేది కాంగ్రెస్.అంబేద్కర్ సమానత్వం, సామాజిక న్యాయం కోసం పోరాడారు. అదే సూర్తితో బిజెపి కూడా బడుగు%--%బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాడుతుంది.

# లగేజీల కుప్పలు.. 'ఇండిగో'తో ఇన్ని తిప్పలు



**హైదరాబాద్ పెన్ పవర్:**ఏ ఎయిర్ పోర్టుచూసినా ఇప్పుడు 'ఇండిగో' బాధితులే.. ఎక్కడ చూసినా వాళ్ల అరుపులే. ప్రత్యామ్నాయ విమానాలు చూపాలంటూ గొడవలు, అయినా ఒక్కరోజులో తీరే సమస్య ఇది కాదంటూ ఇండిగో వివరణలు.. వెరిసి ప్రయాణికులు నరకం చూస్తున్నారు. ఎయిర్ పోర్టుల్లో ప్రయాణికుల సూటు కేసులు కుప్పలు కుప్పలుగా పేరుకుపోయిన చిత్రాలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇండిగో నిర్వాకానికి ఈ చిత్రాలే నిదర్శనం అంటూ దుమ్మెత్తి పోస్తున్న పరిస్థితి నెలకొంది.

ఢిల్లీ ఇండిగో విమానయాన సంస్థ కార్యకలాపాల సంక్షోభం పతాకస్థాయికి చేరింది. దీని కారణంగా వేలాది మంది ప్రయాణికులు నరకం చూస్తున్నారు. ఎయిర్ పోర్టులో పడిగాపులు కాస్తున్నారు. గురువారం ఒక్కరోజే ఢిల్లీలో 163 డొమెస్టిక్ ఇండిగో విమానాలు రద్దు అయ్యాయి. 101 బయలు దేరే విమానాల్లో ఏకంగా 98 ఆలస్యమయ్యాయంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఢిల్లీలో దాదాపు 16,500 మంది కుప్పలుగా పడి ఉన్న తమ బ్యాగులతో ఢిల్లీ ఎయిర్ పోర్టులో వేచి ఉన్న ఫొటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇండిగో వ్యవహారాన్ని కళ్లకు కడుతున్నాయి.ఇండిగో విమానాలు భారీగా రద్దయ్యాయి. ఒక్కో విమానం సగటున 160 నిమిషాలు ఆలస్యమైంది. సిబ్బంది సంబంధిత సమస్యల కారణంగా ఇండిగో సంస్థ 77 వచ్చే విమానాలు, 86 బయలుదేరే విమానాలు అన్నింటిని రద్దు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. విమానాల ఆలస్యాలు, రద్దులతో పాటు ఎయిర్ పోర్టుల్లో ఇప్పుడు 'లగేజీ సమస్య' తీవ్రమైంది. ఎవరి లగేజ్ ఎక్కుడుంది? ఎవరిది ఎవరు తీసుకెళుతున్నారో తెలియక లగేజీ కనిపించకపోవడం సమస్యను మరింత జఠిలం చేస్తోంది. మూడు నుంచి నాలుగు రోజుల క్రితం చెక్ ఇన్ చేసిన లగేజీ కూడా ఇంకా తిరిగి రాక కుప్పలుగా పేరుకుపోయిన లగేజీ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

ముఖ్యంగా ప్రయాణంలో లగేజీలే కీలకం. ఇందులో ముఖ్యమైన పత్రాలు, మందులు, విలువైన వస్తువులు ఉన్న లగేజీ గురించి సమాచారం కోసం ఢిల్లీ ఎయిర్ పోర్టులో ఇండిగో టికెట్ కౌంటర్ల వద్ద ప్రయాణికులు పెద్ద సంఖ్యలో గుమిగూడి ఆందోళన చేశారు. టెర్మినల్స్ 2, 3లలోనూ ఇదే పరిస్థితి కనిపించింది.విమానాలు రద్దు కావడంతో ప్రయాణికులపై

అదనపు భారం పడుతోంది. చాలా మంది వేరే విమాన టికెట్లను, లేదా హోటల్ గదుల కోసం వేల రూపాయలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇదే అదునుగా వేరే విమానయాన సంస్థలు ధరలను కూడా భారీగాపెంచడంపై కేంద్రం సీరియస్ అయ్యింది. ధరల స్థిరీకరణ చేపట్టింది.ముఖ్యంగా కుటుంబ అత్యవసర పరిస్థితులు, మీటింగ్ లు, ఇతర ముఖ్యమైన పనుల కోసం ప్రయాణించేవారికి ఈ ఆలస్యాలు కష్టాలను తెచ్చిపెట్టాయి. దేశవ్యాప్తంగా ఉన్న విమానాశ్రయాల్లో ఇండిగో విమానాల రద్దుతో ఇలాంటి ద ృశ్యాలే కనిపిస్తున్నాయి.

# రాజా.. పాయల్.. ఇంకెవరు భయ్యా?




**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణలోని బీజేపీ ఎమ్మెల్యేలు కట్టుతట్టుతప్పుతున్నట్లు కనిపిస్తుంది. గతంలో గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ కూడా పార్టీకి వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేశారు. ఆయనపై పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకుంది. పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. అయితే ఆయన ఎమ్మెల్యే పదవిపై మాత్రం స్పీకర్ కు ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడంతో రాజాసింగ్ ఎమ్మెల్యేగానే కొనసాగుతున్నారు. అదే సమయంలో ఆయన తన మాటలను వెనక్కు తీసుకోవడం లేదు. ఇటీవల జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల సందర్భంగా కూడా రాజా సింగ్ పార్టీకి వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేశారు. కానీ ఆయన విషయంలో బీజేపీ ఏమీ చేయలేకపోతుందన్న వ్యవహారం ఇప్పుడు పార్టీలో చర్చనీయాంశమైంది.

**సీఎంపై ప్రశంసలు...**

మరొకవైపు తాజాగా బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశంసించడం కూడా పార్టీలో చర్చనీయాంశమైంది. ఇటీవల ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి వెంట పాయల్ శంకర్ ఆసాంతం ఉన్నారు. ఎమ్మెల్యేగా ముఖ్యమంత్రి వెంట ఉండటం తప్పు కాదు. కానీ తర్వాత జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ప్రశంసల జల్లు కురిపించడమే ఇప్పుడు పార్టీలో చర్చనీయాంశమైంది. జాతీయ స్థాయిలో కాంగ్రెస్, బీజేపీ ఉప్పు నిప్పుగా ఉంటాయి. అలాంటిది బీజేపీ ఎమ్మెల్యేగా ఉండి కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ నేతలు కూడా ప్రశంసించని రీతిలో పొగడ్తలు కురిపించడంపై పార్టీ రాష్ట్ర నేతలు కూడా సీరియస్ గా ఉన్నట్లు తెలిసింది.

**జాతీయ నాయకత్వానికి ఫిర్యాదు...**

తన నియోజకవర్గానికి సంబంధించిన పనుల విషయంలో ముఖ్యమంత్రిని సభావేదికగా కోరవచ్చు. అంతే తప్ప బహిరంగ సభలో ముఖ్యమంత్రిపైనే సొంత పార్టీ నేతల కంటే ఎక్కువగా ప్రశంసించడం ఏంటన్న దానిపై ఇప్పటికే కొందరు నేతలు పాయల్ శంకర్ పై కేంద్ర నాయకత్వానికి ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఆయన మాట్లాడిన మాటలతో పాటు, పత్రికా క్లిప్పింగ్ లు కూడా జాతీయ నాయకత్వానికి పంపారని చెబుతున్నారు. పాయల్ శంకర్ మాత్రం ధీమాగా ఉన్నారు. రాజాసింగ్ నే ఏమీ చేయలేని పార్టీ నాయకత్వం తనను ఏమి చేస్తారన్న ధీమాలో పాయల్ శంకర్ ఉన్నట్లు కనపడుతుంది. మొత్తం మీద తెలంగాణబీజేపీ ఎమ్మెల్యేలు కట్టుతప్పుతున్నారన్న కామెంట్స్ పార్టీ వర్గాల నుంచి వినిపిస్తుంది.

# రెండు రోజులు.. 27 సెషన్లు.. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ విశేషాలివే..

**హైదరాబాద్ పెన్ పవర్:** ఈ నెల 8న మధ్యాహ్నం ఒంటి గంటకు సదస్సు ప్రారంభం కానుంది. దేశ, విదేశాల నుంచి ప్రముఖ పారిశ్రామికవేత్తలు, వివిధ రంగాల నిపుణులు, విద్యావేత్తలు, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు తరలివస్తున్నారు. పెట్టుబడుల ఆకర్షణలో తెలుగు రాష్ట్రాలు పోటాపోటీగా వ్యవహరిస్తున్నాయి. గత నెలలో ఏపీలో సీఐఐ సమ్మిట్ నిర్వహించింది. రెండు రోజులు పాటు నిర్వహించిన ఈ కార్యక్రమం వల్ల రాష్ట్రానికి రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఇక ఇప్పుడు తెలంగాణ వంతు వచ్చింది. సోమ, మంగళవారాల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ పేరుతో రెండు రోజుల పెట్టుబడుల వేటకు సిద్ధమైంది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ సదస్సు విజయవంతానికి సీఎం రేవంత్ రెడ్డి కేబినెట్ మొత్తం తీవ్రంగా శ్రమిస్తోంది. ప్రధాని మోదీతోపాటు కేంద్ర హోంమంత్రి అమిత్ షాను ఆహ్వానించింది. అంతేకాకుండా ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి ఆహ్వాన పత్రిక అందజేసింది. ఇక దేశ, విదేశాల నుంచి ప్రముఖులు ఈ సదస్సుకు తరలివస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. రెండు రోజులపాటు జరిగే ఈ సమ్మిట్ అజెండా ఖరారైంది. రాష్ట్ర భవిష్యత్తుకు గేమ్ ఛేంజర్ గా భావిస్తున్న ఈ సమ్మిట్ లో మొత్తం27 సెషన్లు నిర్వహణకు ప్లాన్ చేస్తున్నారు. దావోస్ ఆర్థిక సదస్సు తరహాలో సమ్మిట్ నిర్వహణకు ఏర్పాట్లు చేశారు.



సదస్సు ముగింపు రోజు అయిన డిసెంబరు 9న వేదిక నుంచి కీలక డాక్యుమెంట్ ను ఆవిష్కరించనున్నారు. ఫ్యూచర్ సిటీలో ఈ నెల 8, 9 తేదీల్లో జరిగే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఈ నెల 8న మధ్యాహ్నం ఒంటి గంటకు సదస్సు ప్రారంభం కానుంది. దేశ, విదేశాల నుంచి ప్రముఖ పారిశ్రామికవేత్తలు, వివిధ రంగాల నిపుణులు, విద్యావేత్తలు, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు తరలివస్తున్నారు. ఎనర్జీ, గ్రీన్ మొబిలిటీ, ఐటీ సెమికండక్టర్లు, విద్య, వైద్యం, పర్యాటకం, సిక్యా ఎంటర్టైన్మెంట్, తాజ్ హోటల్స్ ప్రతినిధులు చర్చల్లో పాల్గొననున్నారు. ప్రముఖ క్రీడాకారులు పీవీ సింధు, అనిల్ కుంబ్లే, పుల్లెల గోపీచంద్, గగన్ నారంగ్, జ్వాలా గుత్తా వంటి ప్రముఖులు ఒలింపిక్ గోల్డ్ క్వెస్ట్ సెషన్ లో పాల్గొంటారు. అదేవిధంగా రాజమౌళి, రితేష్ దేశ్ ముఖ్, సుకుమార్, గుణీత్ మోంగా, అనుపమా చోప్రా వంటి సినీ ప్రముఖులు క్రియేటివ్ సెంచరీ, సాఫ్ట్ పవన్ అండ్ ఎంటర్టైన్మెంట్ చర్చల్లో పాల్గొంటారు. కాగా, ఈ నెల 9న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్ం తెలంగాణ రైజింగ్ 2047విజన్ డాక్యుమెంట్ ను ఆవిష్కరించనుంది. తెలంగాణ 2047 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే రోడ్ మ్యాప్ ఈ డాక్యుమెంటులో పొందుపరిచారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో అన్ని రంగాల్లో భవిష్యత్తు తెలంగాణ అభివృద్ధికి అవసరమైన పెట్టుబడులు, టెక్నాలజీ భాగస్వామ్యాలు, నూతన ఆవిష్కరణల దిశగా సమగ్ర ప్రణాళికలను పొందుపరిచారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు, ఉన్నతాధికారులు సమ్మిట్ నిర్వహణ ఏర్పాట్లతో పాటు సదస్సుకు తరలివచ్చే ప్రతినిధులను సమన్వయం చేస్తున్నారు. దావోస్లో ఏటా జరిగే వలర్డ్ ఎకనామిక్ ఫోరమ్ ను తలపించేలా అంతర్జాతీయ సదస్సు నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

# అమెరికాలో పుడితే పౌరసత్వం ఇచ్చేస్తారా?..




**హైదరాబాద్ పెన్ పవర్:** అమెరికాలో తాత్కాలిక వీసాపై ఉద్యోగాలు చేసే జంటకు అక్కడే పిల్లలు పుడితే అటోమెటిక్ గా సిటిజన్ షిప్ లభిస్తుంది. ఈ అవకాశాన్ని భారత్ లాంటి దేశాల ప్రజలు చాలా చక్కగా వాడుకుంటూ వచ్చారు. అమెరికా వెళ్ళిన ఇండియన్ మహిళలు కన్సీవ్ అయితే పిల్లుల పుట్టేదాకా ఇండియావైపు రారు. కారణం తమ పిల్లలకు పౌరసత్వం లభిస్తుందనే. దశాబ్దాల కాలంగా వస్తున్న ఈ అనవాయితీకి ట్రంప్ సర్కార్ చెక్ పెట్టింది. తాత్కాలికంగా ఉద్యోగ నిమిత్తం వచ్చి ఇక్కడ పిల్లల్ని కన్నంత మాత్రాన వారికి సిటిజన్ షిప్ ఇవ్వబోమని కరాఖండిగా ట్రంప్ ప్రకటించడమే కాకుండా ఆదేశాలు జారీ చేశారు. ఇది సంచలనంగా మారింది. అయితే ఈ ఆదేశాలపై పలువురు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. కేసు ట్విస్టులపై ట్విస్టులు తిరుగుతోంది. యూఎస్ సుప్రీం కోర్టు ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ జారీ చేసిన ఎగ్జిక్యూటివ్ ఆదేశాలపై వాదనలు వినడానికి సంసిద్ధత వ్యక్తం చేసింది అమెరికాలో జన్మించిన విదేశీ పిల్లలకు జన్మత: లభించే పౌరసత్వం ఇకపై కుదరదని ట్రంప్ ఇచ్చిన ఆదేశాల చట్టబద్ధతను నిర?యించేందుకు సుప్రీం కోర్టు అంగీకరించింది. వందేళ్లకు పైగా అమల్లోఉన్న ఈ చట్టాన్ని సవరించేందుకు ట్రంప్ నిర?యం తీసుకున్న విషయం తెలిసిందే. జనవరి 20న ట్రంప్ ఆధికారికంగా బాధ్యతలు స్వీకరించాక...అమెరికాలో పుట్టబోయే విదేశీ పిల్లలకు లభించే అమెరికా పౌరసత్వానికి సంబంధించి కీలక ఆదేశాలపై సంతకాలు పెట్టారు. ఫిబ్రవరి 19 తర్వాత పుట్టిన పిల్లలకు అమెరికా పౌరసత్వం కల్పించకుండా నిలిపివేయాలని ఫెడరల్ ఏజెన్సీలను ఆదేశించారు. తలిదండ్రులు అమెరికా సిటిజన్లు , శాశ్వత నివాసులు కాకపోతే వారికి పుట్టే పిల్లలకు సిటిజన్ షిప్ ఇవ్వరాదని నిర?యించారు. అమెరికాలో తాత్కాలికంగా పనిచేసే, సందర్శించే విదేశీయలకు చట్టం పౌరసత్వం కల్పించదని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కార్యాలయ నిర్వాహకాధికారులు వాదిస్తున్నారు. అమెరికాను తాత్కాలికంగా సందర్శించే విదేశీయులు ఇక్కడి చట్టపరిధి కిందికి రారు కాబట్టి...వారి పిల్లలకు పౌరసత్వం కల్పించాల్సిన అవసరం లేదని వారంటున్నారు. అయిత ఈ ఎగ్జిక్యూటివ్ ఆదేశాలు అందిన వెంటనే దీన్ని సవాలు చేస్తూ న్యాయస్థానంలో పలు కేసులు పడ్డాయి. దీంతో పలువురు ఫెడరల్ న్యాయమూర్తులు ఈ ఆదేశాన్నితాత్కాలికంగా నిలిపివేశారు. అయితే జూన్ 27న సుప్రీం కోర్టు స్పందిస్తూ జిల్లాల్లోని ఫెడరల్ కోర్టులకు ఇలా దేశవ్యాప్తంగా ఆదేశాలు, యూనివర్సల్ ఇంజెక్షన్ ద్వారా ఎగ్జిక్యూటివ్ ఆదేశాలను తాత్కాలికంగా నిలిపివేసే అధికారం లేదని తేల్చి చెప్పింది. ఈ వివాదాస్పద అంశాన్ని సుప్రీం కోర్టే పరిశీలించాలని నిర?యించుకుంది. అమెరికా సిటిజన్లు కాని వారి పిల్లలకు అమెరికా చట్టాలు వర్తించవని అధికారులు అంటున్నారు. కాబట్టే పుట్టిన వెంటనే వారికి యూఎస్ సిటిజన్ షిప్ అప్రయత్నంగా దక్కదని చెబుతున్నారు. అయితే 24 రిపబ్లిక్ పాలిత రాష్ట్రాలు, 27 జీవోపీ లా నిపుణులు, సెనేటర్ టెడ్ క్రుజ్, లిండ్సే గ్రహమ్ ఈ పాలసీని ఆపాల్సిందిగా కోర్టును అభ్యర్థిస్తున్నారు.